ISSN: 2278-4632
Vol-12 Issue-09 No.02 September 2022

# కరుణశ్రీ వారి ఉదయశ్రీ - పద్య కావ్యాలు పరిశీలన

**(Karunashri Wari Udhayashri – Padhaya Kavayalu Pareseelana)**

**Dr. Kondru Nagamalleswari** School Assistant in Telugu, D.V.K.R.Z.P.H.S., Ponnekallu, Tadikonda Mandal, Guntur, Andhra Pradesh, India

ఉదయశ్రీ ప్రథమ భాగం స్వర్ణోత్సవం జరుపుకుంది. మొత్తం 34 ఖండికలతో కరుణశ్రీ వారి ఉదయశ్రీ ఉదయించింది. అది వరుసగా 1. అంజలి, 2. ఉషస్సు, 3. ఉదయశ్రీ, 4. ఉత్తిష్ఠ, 5. కరుణమూర్తి, 6. కరుణ కుమారి, 7. కరుణామయి, 8. పారవశ్యము, 9. విశ్వప్రేమ, 10. అద్వైతమూర్తి, 11. సాంధ్యశ్రీ, 12. వైశాఖి, 13. ప్రాభాతి, 14, మధురస్మృతి, 15. తపోభంగము, 16. పుష్పవిలాపము, 17. కుంతీకుమారి, 18. రాట్న సుందరి, 19. ధనుర్భంగము, 20. ఊర్మికాకుమారి, 21. అనసూయాదేవి. 22. సతీసావిత్రి, 23. మహాకవి పోతన, 24. ఆంధ్ర విద్యార్థి, 25, అస్వతంత్రుడు, 26. తెలుగుతల్లి. 27. కళ్యాణగీతి, 28. జయోస్తు, 29. కవితా కుమారి, 30. బీదపూజ, 31. సార్థకత, 32. స్వేచ్ఛా పుష్పాలు, 33. మాతృశ్రీ, 34. నమస్తే అను ముప్పది మూడు ఖండికలను అద్భుతరీతిగా కరుణశ్రీ ప్రథమ భాగంలో వెలువరించారు. మొదట "అంజలి'తో ప్రారంభించి 'సమస్తే'తో ముగించుట వీరి సంస్కారానికి గుర్తు.

"కరుణశ్రీ కవిత భువనైక మోహిని. అందుకే ఆయనకు తీరికలేని విశ్వసంసారంలో అలసిపోయిన దేవాది దేవుణ్ణి ఆహ్వానించటం తెలుసు. ప్రణయ సుందరి కాటుక కళ్ళలోని ఆలోచనలనే కాదు, నవ్వుల పువ్వుల వెనుక దాగిన కన్నీటికెరటాల అర్థతను కూడా అర్థం చేసుకొన గలిగిన కవిశేఖరుడు కరుణశ్రీ. కలహభోజుని ఫలహారం కోసం ఇనుపగుగ్గిళ్లు వండి వడ్డించిన అనసూయాదేవి తాలింపు గుమగుమల్ని, నీలమేఘశ్యాముడైన రాముడు గావించిన ధనుర్భంగపు పెళపెళల్ని, అఖిలాంధ్రజాతి అనుభూతికి సన్నిహితం చేసిన శబ్దవేది ఆయన. అర్ధరాత్రివేళ రమణిని, రాహులుణ్ణి, రాజ్యాన్ని విడిచి 'మెట్లుదిగే సిద్ధార్థుని కరుణాంత రంగానికి, తన ప్రభువు కోసం ప్రతీక్షణమొక యుగంగా ప్రతీక్షించి మూర్తీభవించిన శోకదేవతగా రూపుదాల్చిన యశోధర అవధిలేని ఆవేదనకూ అక్షరాకృతి కలిగించిన అర్ద్రహృదయుడు కరుణశ్రీ అపరంజి మేడనే అడవిగా భావించుకొని నిర్లిప్తంగా మారిన ఊర్మిళాదేవిని ఓదార్చి, స్నిగ్ధ సుకుమారి అయిన కుంతీకుమారి కడుపు తీపికి కదలిపోయి కరుణశ్రీ కవితగా తీర్చిదిద్దుకొన్న మహాకవి కరుణశ్రీ.

**"బుద్ధ దేవుని భూమిలో పుట్టినావు**
**సహజమగు ప్రేమ నీలోనచచ్చెనేమి ?**
**అందమును హత్యచే సెడి హంతకుండ!**
**మైలపడిపోయెనోయి! నీ మనుజజన్మ"**

సున్నితమైన పూలను సహితము సున్నితంగా చూడమంటూ కరుణశ్రీ సమాజంలోని కుళ్ళుకడిగి చురకవేశారు.


Copyright @ 2022 Authors

ISSN: 2278-4632
Vol-12 Issue-09 No.02 September 2022

ఉదయశ్రీ ద్వితీయ భాగంలో స్వతంత్ర భారతి, అరుణహస్తాము, మహాత్ముడు, నేతాజీ, ఆగష్టు విప్లవము, కాంగ్రెస్ అతము, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, తెలుగు వెలుగులు, పురుషోత్తముడు, వేమనయోగి, పాకీపిల్ల, ముందడుగు, ధర్మపరశు, మాగాందీతాత, శాంతిదూత రాష్ట్రసిద్ధి, భారత భాగ్యదేవత, హత్య, విపక్షణము, దుర్దినము, పిడుగుపాటు, తీరనిలోటు, మౌనలేఖిని, ధన్యజీవి, బాలబాపూజీ, మహాప్రస్థానము, దివ్యమూర్తి, స్వర్గీయ బాపు, బాష్పాంజలి, పురోగమనము, స్వచ్ఛంద జాతి, లు ముంబా, ధ్రువతారలు మొత్తం ఉదయశ్రీ భాగంలో 34 కవితా ఖండికల సమాహారము. ఈ భాగంలో అధికభాగం దేశభక్తి కవితలతో నిండి ఉంది. వీర, కరుణ రసాత్మకమైన కవితలు ఈ భాగంలో కన్పిస్తాయి.

**జడయల్లి జడకుచ్చులిడ 'రాయప్రోలు' త**
**ల్లావజ్ఝల కిరీటలక్ష్మి నింప**
**'పింగళి' కాటూరి' ముంగురుల్ సవరింప**
**'దేవులపల్లి' శ్రీ తిలక ముంప 'విశ్వనాథ' నూత్న విధుల 'కిన్నెర' మీట**
**'తుమ్మల' 'రాష్ట్రగాన మొనర్ప**
**'వేదుల' 'నాయని' వింజామరలు వీయ**
**'బసవరాజు' కొడాలి పదములొత్త**

ఉదయశ్రీ తృతీయ భాగంలో కరుణశ్రీ అంజలి ఘటిస్తూ 'రమణీ యార్ధ ప్రతిపాదకమైన శబ్దమే" కావ్యమనిన కాళిదాసు వారిని గుర్తుచేస్తూ "శుభోదయం"తో మేల్కొంచి 'అజ్ఞాత నేపథ్యం' అధిగమించి 'ఆకాంక్ష'తో 'జయోస్తు' పలికి ఆనందలహరిలో స్పందించి 'భువన విజయం' అందించ గలిగినప్పుడే కరుణశ్రీ 'కళ్యాణవాణి చరితార్థం అవుతుంది' అంటు మూడవ భాగం ముందుమాటగా కరుణశ్రీవారే స్వయంగా చెప్పుకున్నారు. 'మాగురుదేవులు' అనే ఖండికలో 'కప్పురపు పలుకు, భావన విప్పిన నెమిలిపురి' అంటూ తన గురుదేవులు కుప్పా ఆంజనేయ శాస్త్రిగారిని అద్భుత రీతిన ప్రస్తుతించి గురువుకు పట్టంకట్టారు.

**"తెల్లవారితే దేశమంతా**
**వెల్లివిరుస్తుంది ఆగష్టు పదునైదు!**
**తెల్లవారికి స్వస్తి చెప్పడంతో**
**తీరిపోయిందానాటితో మన ఖైదు!".**

అంటూ అందుకోబోయే స్వాతంత్ర్యపు సుమాలను తన కవితతో వికసింపజేశారు. కాటుక కళ్ళ కలభాషిణిని కూడా కలుపుకొని రాలేకపోయారా మీ వెంట, కాసేపు వాయించేదిగా వీణ కమ్మకమ్మగా చూస్తూ కడకంట అంటూ కరుణశ్రీ శృంగారరసాన్ని కూడా మేళవించి ఆఖండికను ముగించారు.

చతుర్థభాగాన్ని 1969లో రచించి శ్రీ జూటూరి గురప్పశ్రేష్ఠి స్మృత్యర్థం వారి కుమారుడు ; రమణయ్య గారు ఈ భాగాన్ని గ్రహించి కరుణశ్రీని సత్కరించారు.


Copyright @ 2022 Authors

ఉదయశ్రీ చతుర్ధ భాగంలో 1. సింహేంద్రవాహన, 2. సాత్రాజితి జైత్రయాత్ర, 3. విజయదీపావళి, 4. సుమ హిమాలయము, 5. జ్యోతిర్మయి, 6. శాంతిదూత, 7. క్రాంతి గీత, 8. వియద్వాణి, 9. సవితాదేవి కవితాలేఖ, 10. గులామ్ ఖాదర్, 11. ఆయూబ్ ఆత్మగతము, 12. కన్నతల్లి కన్నీటి లేఖ, 13. భుట్టోపష్టాష్టకము 1, 2 భాగాలు, 14. కరాచీలో ఢిల్లీ, 15. - యాహ్యాసప్తకము, 16. అనుగుతల్లి ఆహ్వానం, 17. స్వర్ణలత, 18. సుప్రభాతము, 19. జ్యోతిర్మూర్తి, 20. జీవనగీతము, 21. మన గురజాడ, 22. విశ్వవైతాళికుడు, 23. రుద్రమదేవి, 24. అమరావతి, 25. శ్రీకృష్ణ దేవరాయలు.

'సవితాదేవి కవితాలేఖ'లో 'వ్యర్థమైన బరువుతో పద్యం నడుము వంగుతున్నది'. కవిత్వం అంటే ఉపన్యాసాలు, ఉపదేశాలు కావంటూ 'కవిత్వాన్ని కవిత్వంగా గౌరవించడం కవికి హుందాతనమిస్తుందని! అంటారు. కవిత్వం చైతన్యవంతమైన గంగాఝరి, కొంచెంగా చెప్పినా గొప్పగా చెప్పు, ఆ వేగానికి మహోన్నత హిమగిరంత ఆనందానుభూతి కలుగుతుందంటారు మహాకవి జంధ్యాలవారు.

**ఉదయశ్రీ పంచమ భాగం :-**

1.శ్రీనివాసోదాహరణము, 2. ఆదిదంపతులు, 3. కళ్యాణమాలిక, 4. పెండ్లి, 5. జయ భవాని, 6. కనకదుర్గా భవాని, 7. మంగళ మహశ్రీ, 8. యాదగిరి స్వామి, 9. జ్యోతిర్మయమృత్యుంజయము, 10. మధురానగరిలో, 11. సీత, 12. శ్రీపతాక, 13. దీక్షాకంకణము, 14. విన్నపం, 15. నిజాయితీ జయించింది, 16. స్వర్గములో విప్లవము, 17. కత్తినే చివురాకు గుత్తిగా మార్చితివి, 18. ప్రగతి పథంలో సమతారథం, 19. బుధ దేవుని పునరాహ్వానము, 20. ప్రేమమూర్తి, 21. క్రిస్మస్ కిరణాలు, 22. మేరిమాత, 23. చెల్లాయిలేఖ, 24. స్వర్ణ సంక్రాంతి, 25. నవ వధువు, 26. ఆషాఢస్య ప్రథమదివసే, 27. భువన బాంధవుడు, 28. వందే వాల్మీకి కోకిలమ్, 29. అమరశిల్పి, 30. రసమయి, 31. నమోవాకం ప్రశాస్మహే, 32. కవి సార్వభౌముడు, 33. ఆంధ్రభోజుడు, 34. కవితావైజయంతి, 35, బ్రహ్మీమూర్తి, 36. సర్వేపల్లి, 37, ఘంటసాల, 38. రసతరంగాలు, 39, మ్రోగిన గంటలు, 40. ప్యారిస్ పతివ్రత, 41. గోమాత, 42. ఆనందవల్లి, 43. సిగ్నమధురహాస, 44. కృతజ్ఞతలు, 45. అమరభారతి, 46. కళ్యాణశారద.

ఉదయశ్రీ పంచమ భాగంలో అందమైన కావ్యానికి సందేశం కూడా తోడైతే బంగారానికి పరిమళం అబ్బినట్లుంటుందన్న కరుణశ్రీ శ్రీనివాసోదా హరణంతో మొదలుపెట్టి -

**"సరగున మధురా నగరికి**
**పెరుగమ్మంబోదు ! దారి విడువుము కృష్ణా !**
**కరమింత తగిలినంతనె**
**పరవశమగు తనువు ! మీద బడకుము కృష్ణా!"**

అంటూ అల్లరికృష్ణుని గోపిక మురిపెంగా 'మధురానగరి'లో వేడుకొనటం పాఠకుల మనసులను రంజింప చేస్తుంది, 'దయసేయంగదవయ్య శాక్యమునిచంద్రా! అంటు మహాకవి 'బుద్ధదేవుని పునర్వ్యాహ్వానము' పలికారు.


Copyright @ 2022 Authors

"సిలువపై నెత్తురు చిందించి, రోగులనుద్ధరించే వైద్యులకు వైద్యుడైన క్రీస్తుదేవుడు, ప్రజలను ఎల్లప్పుడూ రక్షిస్తాడని "ప్రేమమూర్తి" ఖండికలో కరుణశ్రీ 'క్రీస్తు'ను గురించి చెప్తూ కన్న తండ్రీ! అంటూ హృదయాన్ని అర్పించారు. 'క్రిస్మస్ కిరణాలు' అనే ఖండికలో జగత్ప్రభువు నీగర్భములో జన్మిస్తాడని దేవదూతలు చెప్పగా మేరి తనజన్మ సార్థకమయ్యిందని చెప్పే పద్యం, 'మేరిమాత' ఖండికలో మాతలకు మాత ధర్మప్రపూత అనే పధ్యం పాఠకుల మనసులను హత్తుకుంది.

**“చదువురానివేళ 'చంకరుం' డన్నాడు.**
**చదువు కొనెడివేంళ**
**'సంకరుడనే చదువు ముదిరిపోయి 'షంకరుం' డనెనయా**
**స్నిగ్ధమధురహాస శ్రీనివాస!"** అంటూ

నేటి పిల్లలు చదుకోకముందు కాకరకాయని, చదువుకొన్న తరువాత 'కీకరకాయని' అంటారనే నానుడి లాగా నేటి చదువులను గురించి హాస్యరీతిగా చక్కగా వివరించారు. కరుణశ్రీ పద్యధార తేనెధార వారి ఉదయశ్రీ "తెలుగువారి గుండెల్లో అరుణ కాంతులతో అరామరంగా నిలుస్తుంది. దాదాపు 50 ముద్రణలు పొందిన ఉదయశ్రీ ఖండ కావ్యసంపుటి కరుణశ్రీ కవితాజీవితానికి ఉదయాద్రి అందులోని 'పుష్పవిలాపం' పద్యాలు పూలమొక్క దగ్గర నిలుచున్న ప్రతి తెలుగు గుండెలోనూ పులకరింతలతో ప్రతిధ్వనిస్తూ ఉంటాయి.

ఉదయశ్రీ 5 భాగాలలోని ఖండికలలో కూడా కరుణశ్రీ వారి హృదయం ప్రస్ఫుటమవుతుంది. శ్రీ - నా హృదయం, విజయశ్రీ నా శిరస్సు కరుణశ్రీ - నా జీవితం” అంటూ పేర్కొన్నారు.

అందుకే ఉదయశ్రీలోని ప్రతి ఖండిక ఆపాత మధురం "ఉదయశ్రీలో యే ఖండికను చదివిన పాఠకుడైనా ఒకింత ఆగి అరమోడ్పు కన్నులతో ఓపారవశ్య స్థితిని పొందుతాడు. కమ్మని భావాలు ఏవో అతని అంతరంగాన్ని అల్లన కదలిస్తూనే ఉంటాయి. రమ్యాతిరమ్య దృశ్యాలు కనిపిస్తూనే ఉంటాయి.

1. విశ్వకరుణ - వేమూరి ఆంజనేయ శర్మ

2. కరుణ కవికి కన్నీటి వీడ్కోలు ప్రసాదరాయకులపతి. -

3. కవితా చక్రవర్తి కరుణశ్రీ - అబ్బరాజు రాజశేఖర్

4. కరుణశ్రీ జీవిత రేఖాచిత్రణ - సుమన్ బాబు జంధ్యాల

5. విశ్వ కరుణ ఆచార్య జివి. సుబ్రహ్మణ్యం,


Copyright @ 2022 Authors